ఆంధ్రభూమి వివిధ వ్యాసావళి

ఆదివారం 27-6-1971

ప్రమోషన్

మ్యూనిసిపల్ హైస్కూల్ రోడ్డు వెంట సూటిగా పోతే ఊరి జేలు దాకా పోతుంది " అని తన బంధువులను ఇంటర్వ్యూ చేయడానికి వచ్చిన వోకుటుంబానికి చెపుతున్నాడు రామనాథం.

జైలు నాలుగుగోడలకి నిన్నటి వరకు తానున్న నాలుగుగోడల మధ్యకి అంత పెద్ద తేడా లేదు అక్కడా ఇక్కడా అధికార దర్పం ఔద్ధత్యం వొకేలీరుగా నున్నాయి

ఆఫీసులలో రికార్డు రూములాగా, జైలు కూడా ఒక ఆఫీసులో అంతర్భాగమే రికార్డు రూములో పనికిరాని పైళ్ళను పారేసారు నేటి యీ సంస్థానికి పనికి రారను కున్న మనుషులను జైల్లో పారేసారు అంతే తేడా

అన్నాళ్ళు పైళ్ళులో తానొక పైలుగా మనుషులుతూ బతుకు వెళ్ళదీసాడు పైళ్ళు తనను సృష్టించాయో లేక, తానే పైళ్ళను సృష్టించాడో తెలియనంతమేకం అయి పోయాడు అద్వైత సిద్ధిపొందినంత పనయింది. అసలు పైళ్ళకున్న విలువ మనుషులుకూడా అన్న అనుమానం కొత్తగా మొలకెత్తింది నిన్నటిదాకా, రామనాథం పున్న ప్రపంచం వేరు నేడు మరో ప్రపంచంలో కాలుపెట్టినట్లుగా అనుభూతిని పొందుతున్నాడు

అది ఏప్రిల్ 10వ తారీకు, ఎస్ జి వోలు సమ్మె నోటీసిచ్చారు కేంద్రంతో పాటు, తమకు గూడా తాత్కాలిక సహాయం అరుగుదల లేకుండా పెరిగిపోతూ ధరలను నియంత్రణ చెయాలని అన్నాడు అది యీ సోషలిజంలో సాధ్యమవుతుందో కాదో అని ఆటోమాటికుగా ధరలతోబాటు, పెరిగే కరువుభత్యం ఏర్పాటు చేయమంటున్నారు అంతా వొక్కటిగా నిలబడి ఈ సారి మాత్రం ప్రాంతీయ భేదాలు పాలకవర్గానికి అక్కరకు రాలేదు కనుక ప్రజాశాకలను బలహీన వర్గాలను అడ్డం పెట్టుకో చూస్తున్నారు

మిస్టర్ రామనాథం"

ఎన్నడూ లేని ఆప్యాయతమాప్రేమనూ వొలకపోస్తూ పిలిచాడు ఆఫీసరు. చెట్టంత మనిషి తనసీటు కెదురుగా నిలబడి వున్నాడు. ఇంతకుముందు "ఏయ్ రామనాథం" అని, వొకోసారి అరే తురే అనీ అర్థంవచ్చేటటుగా పిలిచే ఆఫీసరుగారేనా ఈ మనిషి అని అనిపించింది వినుపోయాడు ఇంతా తెరుకోకముందే రామనాథాన్ని ఉద్దేశించి

"ఇటు చూడండి చేంబరుదాకా వస్తారా"

"చిత్రం, ఎస్సార్" అలవాటు పకారముగాక యింకొసారి ఎక్కువే చిత్రం అని అనేశాడు

తనసీటు కెదురుగా నిలుచున్న ఆఫీసరును చూచి మాచెడ్డ యిబ్బందిలో పడిపోయాడు ఇంత అనుగ్రహం భరించలేనన్నట్లుగా మొహం పెట్టాడు

ఆఫీసులో తనసీటు అన్నిటికన్నా పనికిరానిసీటు టేబుల్‌మీద నుండి గాని క్రిందినుండిగాని ఆదాయం రావడానికి ఆస్కారంలేని సీటు

ఈ సీటు కామధేనువుగాదు కల్పవృక్షమూకాదు దీనివీధి ఎవరికన్నా పడదు. పడలేదు పడబోదు. కొన్ని నెలలకోసారి జరిగే సీట్ మార్పిడిలో ఆ పలంపాటలో, ఈ సీటు ఎఱుండాలో వుండవలసివుండదు

చేంబరులోకి పిలవడమంటే ఏదో కొప్ప విశేషమే

చేంబరంటే ఆఫీసరనే శేషశాయి ఆసనం

దేవుడి గర్భగుడిలాంటిది

తిరుపతి వేంకన్న స్పెషల్ దర్శనం లాంటిది

అందులో కొద్దిమందికే ప్రవేశార్హత

అది ఆగ్రహానుగ్రహాలకు పంపిణీ కేంద్రం:

మంచీ-చెడూ ఏదైనా జరగొచ్చు

ఆలోచిస్తూ ఎదురుగా కనబడుతున్న గోడమీద పలకసీ గడులవైపు చూస్తున్నాడు

అవు దూదలూ, కంకి తొడవళ్ళూ ముసలమ్మ చరకాలూ. దీపాలూ, పారలూ వగైరా వగైరా

తూగోజిలా కళ్ళముందు గిర్రగిరా తిరుగుతున్నాయి మొన్న మొన్ననే శుభాలు పూనాలనే కోరికా సానిపోయి అశాంతి మిగ్గాయి

"నామనాథం గారు మీరు ఆఫీసరు కెక్కడ ఎక్కువ ఖుషీ ఆఫీసరు కెక్కడ ఎక్కువ ఖుషీ అడిగేస్తుంది

ఆవు ఫైలు [illegible] మూసి పెట్టి పోయిన మర్యాద నేను నమ్మి రేనుకుంటున్నాడు

చేంబరుదిక్కు పోకుంటే తోటివాడు తననూ విచిత్రంగా విచిత్ర జంతువులాగా చూచారు ఆ చూపుల్లో అవహేళన వెటకారం, అన్నీ రంగరించినట్టుగా వున్నాయి

ఈ భూప్రపంచంలో జీవి వొంటివాడు, వొక్కడే వచ్చాడు వొక్కడే పోతాడు పోయేనాడు భార్యాబిడ్డలూబంధుమిత్రులూ ఎవళ్ళూ వెంటరారు ఎవడికెవడు? కనక ప్రతి మానవుడూ తన మోజానికి తానే

రామనాథం.

"యెందుకు సార్" అన్నాడు

"జిల్లా మొత్తంలో ఆఫీసులో పని చేయించి మనమేనోట్ హైదరాబాదుకు వైర్‌లెస్ పోయింది. మన పేరు యివాళ్ళ రేడియోలో మోగిపోతుంది "

"అలాగాసార్" తెరిచిననోరు తెరచినట్లుగానే వుండిపోయింది భారతరత్న, పద్మవిభూషణ బిరుదు ప్రదానమైనంత సంతోషం. పట్టలేక పోతున్నాడు

పికెటింగ్ చేసేవారు. ఆఫీసు ముందుకు వచ్చారు గేటు ముందు బైటాయించారు తనను రమ్మంటున్నారు పోలీసులొచ్చారు వాళ్ళను లాక్కెళ్ళారు మొరాయించిన వాళ్ళను నాలుగు బజాయించారు

అన్ని సెక్షన్ల పని తనదైతిన పడింది నడుములుతింగుమనేదాకా వాళాడు. వాస్తున్నాడు ఎంతమంది చేసినా, ఎన్నాళ్ళు చేసినా, ఎంతకూ తెగేపనికాదు. తరతరాలుగా సాగేపని. సాగుతున్నపని సాగతోయేపని వ్రాసి వ్రాసి కలందానంతటతదే జారి పోయింది. కుర్చీలోనే కాళ్ళుబారజాపి వొళ్ళు విరుచుకొన్నాడు

"రామనాథం ఈ పిరియాడికల్ స్టేటుమెంట్స్ యివ్వాళ పంపించాలోయ్ సెక్రటేరియట్‌వాళ్ళు శతకోటి రిమాండర్‌ల వాస్తున్నారు. నా ప్రమోషన్ అపుతామంటున్నారు బోర్డువాళ్ళు"

ఓ యాబయి కాయితాలు నెత్తినేశాడు. ఈ పని తలచుకొనే సరికి ప్రమోషన్ సంగతి దేవుడెరుగు ప్రాణాలుపోయేటట్టుగా వుంది, రామనాథానికి కొన్ని కాయితాలు. ఆఫీసరుగారు తానురాస్తే సరిపోయేది పని సులువయేది. అలాఎందుకు వ్రాసాడు ఆయనకు నామర్దాగాదు గ్రీకు బానిసలతో పనిచేయించే వోవర్‌సీర్‌లాగా ఫ్యాక్టరీ కంట్రాక్టు లేబర్ మేస్త్రీలాగా ఖైదీలతో పనిచేయించే హెడ్‌వార్డన్‌లాగా కుర్చీలోకూర్చొని పనులు పురమాయిస్తున్నాడు, చెయలేక తాను సతమతపడుతున్నాడు. తలప్రాణం తోకకువస్తున్నది. ఇదంతా ఆఫీసరుకేమి పట్టింది. ఎడ్డు

(మిగతా 4వ పేజీలో)

కాంచనపల్లి చినవెంకట రామారావు

ప్రయత్నించాలి తరించాలి ఇదే జీవుడి విధిక ర్తవ్యము, మొన్నటి గీతాసప్తాహంలో స్వాములవారి వేదాంతోపన్యాసము చెవులో గింగురుమంటున్నది తాను తరించడానికిదే మార్గమేమో? భగవంతుడి లీలలు అర్థము చేసుకోలేము అనుకుంటూ చేంబరులోకి చేరుకున్నాడు

"మిస్టర్ రామనాథం, జమాబందీ సెక్షను హాండిల్ చేయగలరా?"

రెవెన్యూ సెక్షనులో పానయ్యను సార్ ఎందుకు చెయ్యలేనుసార్"

"తక్కావి సెక్షనా అబ్కారి సెక్షనా, ఏదయితే మీకు సౌకర్యం?"

ఆ పలుకులు తేనె లొలుకుతున్నాయి, అమృతం కురుస్తున్నటుగా వుంది హృదయవీణలోని మధురమైన తంత్రులు మీటుతున్నట్టుగా వున్నాయి. ఉత్సాహంతో ఉక్కిరిబిక్కిరిగావుంది రోమాంటిక్ భావనలన్నీ కటగట్టుకొని దండెత్తినట్టుగా అనుభూతిని పొందాడు,

వోట మాట రాక ఎంతో ప్రయత్నంమీద, "మీదయ సార్" అన్నాడు. ఉద్వేగంతో గొంతుపూడుకుపోయింది

"రేపు ఆఫీసు ఆర్డర్ వేస్తానుమమ్మల్ని మరిచేరు సుమా"

"ఎంత మాట సార్ నేనూ తమరిని సంతోషపెట్టుకుంటాను,"

బంగారు కలలు నెమరేసుకుంటున్నాడు. వట్టనున్న మహర్దశను ఊహించుకుంటున్నాడు. తన ప్రమోషను కొట్టేసిన కాకారాయళ్ళకూ. నాలుగుతరాలకు సంపా ఇంచి పడ్డేసుకున్న, నలుగురితో పాటు నారాయణగార్లకూ. తాను గట్టిపాఠం చెప్పబోతున్నాడు

మిటమిటలాడే ఎండలతోబాటు, ఏప్రిల్ 12వ తారీకు రానే వచ్చింది. వ్యక్తిగా భయపడేవాడు, సమిష్టిలో ధైర్యాన్నిపంచుకున్నాడు, పుంజుకున్నాడు. సమ్మె చేసారు పదిమందితో చావు పెండ్లితో సమానమని వూరికేనే అన్నారా అనుభవజ్ఞులు

కోరుతున్న కోర్కెలు సమిష్టిగా సంఘబలంతో సాధించుకోవాల్సినవి, వ్యక్తిగా నిధించేవికావు ఎవడి స్వార్థం వాడు చూచుకోవాలని, వ్యక్తి స్వార్థపు వేదాంతానికి అంది చుక్కెదురు వ్యక్తికన్న సమిష్టి మిన్న అని జీవితసత్యం. బోధిస్తున్నది క్రొంద యిచ్చే కరువుభత్యం. కావాలని కోరినపుడు. అంతా అసంభవమనిపించింది. వంచమామకావాలని కోరినటే అనిపించింది. కాని అసంభవాన్నే సంభవం చేశాయి పరిస్థితులు.

* * *

ఆ నాడు కాఫీ తాగకముందే ఆఫీసరుగారు జీపుతో రామనాథం యింటిముందు ప్రత్యక్షమయ్యాడు "మిస్టర్ రామనాథం పికెటింగ్ మొదలుగాకముందే మనము ఆఫీసుకు వెళ్ళాలి "

టాచోబెట్టి కాఫీ యివ్వడానికైనా తన యింటో మంచి కుర్చీ లేదు కుచేలుడి గృహానికి కృష్ణుడు వచ్చినటుగా వుంది కన్నుమంటాడేమోనన్న భయం.

కాఫీ తాగండిసారీ అని కూడా అనలేదు

తాను గూడా కాఫీ తాగకుండానే ఆఫీసు దారి పట్టాడు

ఆఫీసంతా నిర్మానుష్యంగా వుంది

ఫ్యాక్టరీలో పోగుపడే చెత్తాచెదారంలాగా, ఆఫీసులో చింపేసిన చిత్తుకాగితాల నయ్యాటలు రెపరెపమంటున్నాయి గాలికి గురుతున్నాయి సమ్మెచేసాడు గాబోలు వూడ్చేవాడు గూడా రాలేదు ఆరుబ్బంలా వుంది. చదు నక్షత్రంలో ప్రాణం పోతే కడిచేసిన కోంపలావుంది ముండమోసిన మొహంలా వుంది

"మిస్టర్ రామనాథం యిటు చూడండి"

"యస్సార్" అన్నాడు

ఆఫీసరుగారి చూపులు చూస్తే యిదంతా తనదు దైయ మనడుగదా శంపదీసి. అసి ననులో గుండెటన పడుతున్నాడు

"నీకు నాకూ ప్రమోషను తప్పదయ్."

అన్నయ్య రక్షించాడు అను కొన్న

న్యాయం నలిగిపోతున్నది

—ఇల్లెందల సత్యనారాయణ

అంతర్జాతీయ సూత్రాలమధ్య
న్యాయం నలిగిపోతున్నది.
పశుత్వంపై పైబడి
మానభంగం చేస్తుంటే
మానవత నిస్సహాయంగా గిలగిల
తన్నుకుంటున్నది.

కాళ్ళు విరిగిన ధర్మధేనువు
కసాయి యాహ్యా వధ్యశిలపై
మూతి బిగకట్టబడి మూలుగుతున్నది.
పాక్ రాజనీతి బాహువులమధ్య
పీక పిసగబడుతున్న నీతి
కొనఊపిరితో కొట్టుకుంటున్నది.

నిలువులోతు గోతిలో పాతిపెట్టినా
నేనింకా ఉన్నానంటున్న 'నిజం'
నిట్టూర్పులు
నరహద్దులు దాటి వినవస్తున్నవి.

ప్రపంచ సంస్థ వంచనామా సంస్థగా
ఋజువు వర్చుకున్నది.
అగ్రరాజ్యాల రాజకీయపు చెత్తులమధ్య
"బంగ్లాదేశ్" ప్రజల భవితవ్యం
పణంగా పెట్టబడిందా?

"ఆంధ్రలో జరిగిన మొదటి అఖిల భారత బాలచిత్రకళా ప్రదర్శనము"

ఆంధ్రప్రదేశ్ లలితకళా అకాడమి ఆవిర్భవించిన తర్వాత తెలంగాణ్ణ నేల నాలుగు చెరగులా అనేక బాలచిత్రకళా సంస్థలు ఏర్పడి చిత్రకళా నములు జరుగుతూ సామాన్య ప్రజలకు శిల్ప చిత్రకళలపట అభిమానం కల్గుతున్నది అటువంటి ప్రదర్శనములలో ఒకటి ఇటీవల ఒక పల్లెటూరులోకూడా జరగటం విశేషం.

గుంటూరుజిల్లా, రేపల్లె తాలూకాలో "వెల్లటూరు" గ్రామంలో కొందరు కళాభిమానులు 1969లో "నవరంగ్ చిత్రకళా నికేతన్" అనుసంస్థను ఏర్పరచినారు

కళాజీవి

ఈ సంవత్సరము మొదటిసారిగా అఖిల భారత స్థాయిలో బాల చిత్రకళా ప్రదర్శనమును విజయవంతముగా నిర్వహించారు

దీనికి వివిధ రాష్ట్రములనుండి 600 మంది బాలబాలికలు 500ల చిత్రములను పంపినారు అందులోనుండి 300ల చిత్రములు ప్రదర్శనమునకు ఎన్నిక చేయబడినవి. ఈ చిత్రములు అన్ని చక్కని విషయ వైవిధ్యాన్ని కలిగివున్నవి. అనాదినుండి అంతరిక్షయాత్రవరకు సమాజంలో తాము చూస్తున్న అన్ని అంశాలను బాలబాలికలు పాస్టల్స్‌తోనూ నీటిరంగులతోను పోస్టరు కలర్స్‌లోనూ. తైలవర్ణములతోనూ దక్కిని చిత్రాలు వేసి పంపినారు రూపాకృతులనుండి నైరూపాత్మక, శోధనలు చేశారు ప్రదర్శనము చూస్తున్నంతసేపూ ఎదో "రసఝరి"లో విహరిస్తున్నటుగా అనుభూతి చెందుతారు కారణం బాలబాలికల అమాయకమైన నిరాడంబరతనిండిన



హకీమాచ్: చిత్రకారుడు చి॥ రామబహదూర్ ఖాన్
గోల్కొండ కేంద్రీయ విద్యాలయం

కులు శ్రీ సి. యస్. యన్. పట్నాయక్ జడ్జీలుగా వ్యవహరించారు.

ఈ పోటీలో 6 నుండి 18 సంవత్సరాల బాలబాల చిత్రములు ఉన్నవి, వయస్సునుబట్టి ప్రతి సంవత్సరము వారిని ఒక వర్గమువేసి 12 వర్గములలోనూ ప్రథమ, ద్వితీయ తృతీయ బహుమతులు (రజిత పతకములు) ఉచ్చినారు. ఇంకనూ ప్రదర్శనములోకెల ఉత్తమ చిత్రమునకు ఒక బంగారు పతకమును, మరి మూడు చిత్రములకు ప్రత్యేక బహుమతులను నొసంగి బాల చిత్రకారులను ప్రోత్సాహించినారు బాల బాలికలకేగాక వారిలో చిత్రకళను ప్రోత్సహించుటకై అధిక సంఖ్యలో చిత్రములను పంపిన గోల్కొండ కేంద్రీయ విద్యాలయంకు ప్రథమ బహుమతి, వెల్లటూరు జిల్లా పరిషత్ హైస్కూలుకు ద్వితీయ బహుమతి, వెల్లటూరు అప్పర్ ప్రైమరీ స్కూలుకు తృతీయ బహుమతులు (రజిత పాత్రలు) ఇచ్చారు

ఇంతేగాక బాలలలో అధికముగా చిత్రకళపైన ఆసక్తికల్గించినందుకు ఫలితములను పొందిన ఉత్తమ చిత్రకళోపాధ్యాయులుగా శ్రీ వెల్లటూరి పూర్ణానందశర్మ (జిల్లా పరిషత్ హైస్కూలు వెల్లటూరు) శ్రీ బి అప్పిరెడ్డి (సెంట్రల్ స్కూలు, గోల్కొండ) శ్రీ కె రాజయ్య (గవర్నమెంటు హైస్కూలు సిద్దిపేట్)లకు రజిత పాత్రలను ఇచ్చారు.

ప్రదర్శనములో కెల్ల ఉత్తమ చిత్రముగా కాకినాడగవర్నమెంటుఆర్టిస్టులహైస్కూలుకు చెందిన చిరంజీవి జి. యస్ ప్రకాశరావు (16) వేసిన "నీటి కుళాయిపద్ద" ఎన్నిక అయింది. ప్రథమబహుమతులుచిరంజీవులు 1 బి నగర (6) గోల్కొండ, 2 పి కాదర (7) వెలటూరు 3 ఓనాఅగర్వాల్ (8) గోల్కొండ 4 జి సుజాత (9) వెల్లటూరు 5. దిలీప్ జార్జి (10) గోల్కొండ 6 జి భూపయ్య (11) సిద్దిపేట 7. రామ్ బహదూర్ ఖాన్ (12) గోల్కొండ 8 జి. రవీందర్‌రెడ్డి (13) నారాయణగూడ. 9. డి అప్పల నరసింహరాజు (14) కాకినాడ, 10. రేఖారాణి (15) ఆబల్ పూర్, 11. పి భూలక్ష్మి (16) వెల్లటూరు 12. ఎ శాయన్న (17) చండూరు, 13. పి నాగేశ్వరరావు (18) రాజమండ్రిలకు లభించినవి. ఇంకను 13 ద్వితీయ, 13 తృతీయ బహుమతి, 8 ప్రత్యేక బహుమతులు కాక 10 యోగ్యతా పత్రములు నొసంగారు

ఈ ప్రదర్శనము వెల్లటూరులో స్థానిక ప్రాథమిక పాఠశాలలో రాష్ట్ర చేనేతసహకార శాఖామాత్యులు శ్రీ అనగాని భగవంతరావు ప్రారంభించినారు నికేతన్ అధ్యక్షులు శ్రీ మోటూరు కోదేశ్వరరావు సభికులకు స్వాగతం చెప్పినారు శ్రీసంజీవ్ దేవ్ అధ్యక్షత వహించి నికేతన్ కృషిని ప్రశంసించారు పెచిలీపట్నం చిత్రకళా సంసద్ ఉపాధ్యక్షులు శ్రీ వి వి. టోజ్ పేజాల చిత్రకళను గురించి ప్రసంగించారు శ్రీ పట్నాయక్ ప్రదర్శనను సందర్శములో ప్రచురింపబడిన "ప్రత్యేక సంచికను" ఆవిష్కరించారు. ఇది ప్రదర్శనమునకు దర్పణము శ్రీ వై వి. లక్ష్మయ్య బహుమతి ప్రదానము చేసినారునాటిసభలో నికేతన్ కార్యదర్శి శ్రీ వెల్లటూరి పూర్ణసందశర్మ వందన సమర్పణచేశారు.

తెలంగాణ రాజకీయోద్యమ సంక్షిప్త చరిత్ర

పారంగజేబు దక్కనును జయించి ఆయన ప్రతినిధిగా ఆసఫ్‌జాహి వంశీయులను నియమించెను దీని ఫలితమే హైదరాబాదుకు ఆసఫ్‌జాహి వంశీయుల పాలన ప్రారంభం గాలికి వాన తోడైనట్లు ఈ నిజాముల్ ముల్కుకు తోడు 17వ శతాబ్దము నుండి ఇంగ్లీషువాండ్లు ప్రవేశించారు వరాయి సామ్రాజ్య వాదుల ఆధిపత్యాన్ని ఈ షష్ఠాంతమైన యెదిరించక తన అధికారము అస్థిరమైనదే కాలునన్న స్వార్థబుద్ధితో మొదట సర్కారు జిల్లాల తర్వాత దత్తమండలాలు వగైరా అనేక

కోలా నరసింహారావు

ప్రాంతములను పరదేశీయులకు దారాదత్తం చేసి ఇంగ్లీషువాండ్లకు కీలుబొమ్మగా తయారయ్యాడు.

రోజురోజుకు భారతదేశంలో రాజకీయ చైతన్యం పెరిగి బ్రిటిషు సామ్రాజ్యవాదులకు వ్యతిరేకంగా బహిరంగ ఆందోళన పెరుగుతున్నకొద్దీ బ్రిటిషువారి దీలించి పాలించు అను కుటిల రాజకీయనీతి ననుసరించి ముస్లిం రాజకీయాలను వగైరా సృష్టించడమేగాక భారతదేశ విభజనకు దారితీసిన రాజకీయ కుట్రలన్నింటికి బ్రిటిష్ సామ్రాజ్యవాదము హైదరాబాదును మూలపరమగా ఉపయోగించుకున్నది. అందుకే బ్రిటిష్ సామ్రాజ్యవాదము తన చివరి దుర్గముగా హైదరాబాదును ఎన్నుకొని సృష్టించిన రాజకీయ కుట్రలలో చాలావరకు విజయము పొందినది. దీని ఫలితమే హైదరాబాదు సంస్థానంలో రాజకీయ పోరాటం చాలా ఆలస్యముగా తలెత్తటం

హైదరాబాదు సంస్థానములో రాజకీయోద్యమము 1919వ సంవత్సరములో ప్రారంభమైనది అప్పుడు యీ సంస్థానానికి ప్రధాన మంత్రిగా బ్రిటిష్ ప్రభుత్వం నైజామును కొంతవరకు అదుపులో పెటుటకు సర్ అలీంను నంపిరి ఆయన హైదరాబాదు వాతావరణములో పుట్టిపెరిగినవాడు కాక పోవుటవల్ల బ్రిటిష్ ఇండియాలో ప్రవేశపెట్టబడిన చెమ్స్‌ఫర్డ్ సంస్కరణలాంటిని హైదరాబాదు సంస్థానములో గూడ తీసుకరావాలన్న ఉద్దేశంతో రాయబాలీ ముకుంద్ గారి అధ్యక్షతన ఒక విచారణ కమిటిని నియమించారు ఈ సందర్భముగా ఒక బహిరంగసభ 1919లో జరిగినది. ఇదియే ప్రజల పక్షాన జరిగిన మొట్టమొదటి రాజకీయ సభ. దీని తర్వాతనే హైదరాబాదు సంస్థానములో రాజకీయోద్యమాలు పారంభమైనాయి ఈ సందర్భములోనే రాజ్యాంగ సవరణల కమిటికి సూచనలు చేయటానికి ప్రజల తరఫునుండి ఒక సమితి ఏర్పడింది, దీనిలో శ్రీయుతులు కేశవరావు. వామన్‌నాయక్, రామచంద్ర శర్మ, ఆస్టర్ హుసేన్‌లు ముఖ్యులు అనేక సంవత్సరాలపాటు ప్రభుత్వానికి సూచనలు చేయటానికి కృషిచేసినది కాని ప్రభుత్వం సాగనివ్వలేదు సరికదా కనీసం పీడు సమావేశమగుటకు అనుమతిగూడ నివ్వనిరాకరించినందున బీరారు జిల్లాలోని అకోలాలో 1921లో హైదరాబాదు రాష్ట్ర రాజకీయ మహాసభ న్యాయమూర్తి శ్రీ రాంచెంద్రనాయక్‌గారి అధ్యక్షతన జరుపబడి ప్రచార నిమిత్తం ఒక ఉపసంఘం నియమించారు దీని తో ప్రభుత్వానికి భయంవేసినది. అందుకే యీ ఉద్యమ నాయకులపట్ల ప్రభుత్వం చతుర్విధోపాయాలను వినియోగించి శ్రీ కేశవరావు ఆస్టర్ యార్‌జంగ్, రాంచెంద్రనాయక్‌గార్లను హైకోర్టు న్యాయమూర్తులుగా నియమించింది వీరి వలలోపడని శ్రీ శర్మగారిని సంస్థానమునుండి బయటకు వంపివేసినది. మిగతా వారిని నయానా, భయానా లొంగదీసి యీ సంస్థానపరూపాలు లేకుండా చేసూ కొంతకాలం కృషి చేశారు.

1931లో కొందరు పురప్రముఖులు మాజీ హైకోర్టు న్యాయమూర్తి శ్రీ నవాబ్ నిజాంపత్ జంగ్, బహదూర్ యార్ జంగ్ లాంటి కొందరు నైజాం పౌర సంఘం అను సంస్థను స్థాపించారు ప్రభుత్వాధికార పదవులలో ముల్కీలనుమినహాయించక యితర ప్రాంతాల వారిని నియమిస్తున్నారన్న ఆసంతృప్తితో పైసంస్థను స్థాపించి ఆందోళనకు పూనుకొన్నారు. జాతి ప్రభుత్వం వీరి అటుల సాగనివ్వలేదు

ఆర్యసమాజము

నైజాం ప్రభుత్వాన్ని బాహాటంగాయెదిరించగల ధైర్య సాహసాలు ప్రజలలో అలవర్చిన ప్రభుత్వ రాజకీయేతర ఉద్యమాలలో ఆర్యసమాజానికే దక్కుతుంది. ఈ ఉద్యమం ధార్మికమైన దైనప్పటికి దీని ప్రభావము రాజకీయాలపై కూడ పడింది అయితే ఈ ఉద్యమ వ్యాప్తి మహారాష్ట్ర కర్ణాటక ప్రాంతాలలోను, జంటనగరాలలోను మాత్రమే జరిగింది. తెలంగాణా గ్రామీణ ప్రాంతాలకు దీని ఉద్యమం పోలేదు

అతి ప్రాచీన చరిత్రకు రంగస్థలమైన తెలంగాణా ప్రాంతమే తెలుగు భాషకు తెలుగు సంస్కృతికి అనేకవిధాల సహాయపడింది కాని నిజాం పాలనతో తెలుగు ప్రజలు రాజకీయంగానే గాక సాంస్కృతికంగా గూడా పూర్తిగా అణచివేయబడ్డారు భాష పాలనా భాషగా ఆధిపత్యాన్ని సంపాదించి తెలుగు గడ్డపైనే తెలుగు భాషకు ఆదరణ లేకుండా, జానిస భాషగా పరిగణింపబడింది. ఉన్నతోద్యోగులు, విద్యావంతులు తెలుగు భాషను మాటాడడమే అవమానకరంగా భావించేవారు. తెలుగు భాష తెలుగు సంస్కృతి కిటువంటి పరిస్థితిలో ఉన్న పరిస్థితిలో "ఆంధ్ర జన సంఘం" దేశపు అంధకారం వ్యాపించిన ఆరోజులలో ఒక జ్యోతిగా వెలిగి అది యొక మహోద్యమముగా రూపొందింది. ఈ ఆంధ్ర జనసంఘం ఆంధ్రులకు జరిగిన ఒకానొక పరాభవ సన్నివేశము నుండి ఉద్భవించినది 1921 నవంబర్ 21వ తారీఖున హైదరాబాదు పట్టణములోని వివేకవర్ధిని ధియేటరులో హిందూ సంఘ సంస్కరణల సభయొకటి శ్రీమతి కమలాదేవి చట్టోపాధ్యాయ అధ్యక్షతన జరిగింది. ఈ సభలో పాల్గొన్న అనేకమంది మహారాష్ట్రులు మరాఠీలను, ప్రస్తావించగలుగన్నదిమధులోను, కొందరు ఉర్దూలోను మరి కొందరు ఇంగ్లీషులోను తమ్మనుంచారు ఒక తెలుగు న్యాయవాది శ్రీ అంబల్లి వెంకట రామారావు తెలుగులో ఉపన్యాసమును చదువుచూ మహారాష్ట్రులందరు అయనను గేలిచేశారు ప్రజల తో అచ్చ అయన ఉపన్యాసమును తెలుగులోనే కొనసాగించగా సభానాయకులు పీపులు [illegible] ప్రోత్సాహపెట్టారు. అల్లరి హెచ్చింది [illegible] రాలు ఉపన్యాసకుల నిలదీసి సభను సర్దుపరచింది సభలో పాల్గొన్న ఆంధ్రయువకులకు కడుపు మండిపోయింది. కీర్తిశేషులు హనుమంతరావు, మాచుపూడి సోదరుల ప్రోత్సాహంతో సభనుండి నిష్క్రమించారు మిగతా నిజాం ప్రభుత్వ దమన నీతికి బలిపడుట

(మిగతా 6వ పేజీలో)

పటపుల పండగ : చిత్రకారుడు చి॥ జి భూమయ్య, సిద్దిపేట
ప్రభుత్వ ఉన్నత పాఠశాల

కాల్పులా!
వెంటనే, వేయండి బర్నాల్
చల్లని, చమ్మని మందు

చల్లని చమ్మని బర్నాల్ కాల్పులు, కోతలు, వగుళ్ళకు, కుక్కుపులకు మరియు గాయాలకు సర్వ ప్రయోజనకారియైన మందు. బర్నాల్ త్వరగా పడుచేసి, సూక్ష్మ క్రిములను పలపలంతంగా నిర్మూలిస్తుంది. బర్నాల్ మంట పెట్టదు. అది చల్లగా, చమ్మగా ఉంటుంది...పగిలిన చర్మాన్ని సరిచేయడంలో ప్రకృతికి తోడ్పడుతుంది.

బర్నాల్ 40 సంవత్సరాలకు పైగా అనంతాన్యాత గృహాలలో విశ్వసనీయమైన నివారిణి.

బాట్స్ ఫ్యూర్ డ్రగ్ కంపెనీ (ఇండియా) లిమిటెడ్

ASP/B/8-12A

వర్తమాన గ్రహస్థితి

రవి 28 వరకూ ఆర్ద్ర 2లో, 1 వరకూ ఆర్ద్ర 3 లో తర్వాత ఆర్ద్ర 4లో శుక్రుడు ధనిష్ఠ 2 లో; బుధుడు 30 వరకూ పునర్వసు 1లో; 30 వరకూ పునర్వసు 2లో; 1 వరకూ పునర్వసు 3లో తర్వాత పునర్వసు 4లో; గురుడు అనూరాధ 1 లో వక్రగతిలో, శుక్రుడు 27 వరకూ మృగశిర 1లో 30వరకూ మృగశిర 2లో; తర్వాత మృగశిర 3 లో; శని కృత్తిక 4 లో; రాహువు ధనిష్ఠ 1 లో, కేతువు ఆశ్లేష 3 లో;

చంద్రుడు 29 మధ్యాహ్నంవరకూ, సింహంలో, 2 ఉదయం వరకూ కన్యలో, తర్వాత తులలో.

గమనిక

మేషాది రాసులక్రింద ఇచ్చిన తేదీలు జాతకచక్రమునందలి రవిరాశిని నక్షత్రములు చంద్రరాశినీ సూచించును. చంద్ర సౌర గోచారమూ ఫలితములను రెండినీ మేళవించుకొని పాఠకులు వార ఫలములు గ్రహించుట యుక్తము.

మేషం

(అశ్వని, భరణి, కృత్తిక 1, ఏప్రిల్ 15 నుండి మే 14వరకు)

(శని ద్వితీయమున రజిత మూర్తి, అర్ధాల్పు శుక్రుడు గురుడు అష్టమమున రజితమూర్తి పాదశుక్రుడు రాహు కేతువులు 10-4 రాసులయందు తామ్రమూర్తులు. సామాన్యులు,

రవి తృతీయమున శుక్రుడు కుజుడు, దశమమున శుక్రుడు. బుధుడు తృతీయమున అశుభుడు, శుక్రుడు ద్వితీయ తృతీయములలో శుభుడు.

చంద్రుడు 1వ తేదీవరకూ చతుర్థ పంచ స్థానాలలో అశుభుడు. తర్వాత షష్ఠ సప్తమాస్థానాల్లో శుభుడు.

మీరీ వారంలో ఏ ముఖ్య కార్యక్రమాలు తలపెటుకున్నా వాటిని ఈ వారపు ద్వితీయార్థంలో నిర్వహింద ప్రయత్నించటం మంచిది. ప్రథమార్థం మీకంతగా అనుకూలించకపోవచ్చు. ఏది ఎలా ఉన్నా ఉన్నతస్థాయిగల మీ మిత్రుల సహకారం మీకు పూర్తిగా లభిస్తూ ఉండటంవల్ల మీరు మీకు సంబంధించిన అన్ని రంగాల్లోనూ అభివృద్ధిని సాధిస్తూ ముందుకు పోగల్గుతారు.

మీ ఆర్థిక స్థితివిగూర్చి మీరీ వారంలో ఏమీ తమూ చింతపడవలసిన పనిలేదు. ఈ వారపు ద్వితీయార్థంలో మీకు మంచి ధనలాభం సూచింపబడుతోంది. ఖర్చులు కూడా అంతగా ఎక్కువగా లేకపోవడం వల్ల మీరు తగినంత ఎక్కువ మొత్తాన్నే నిలువచేసుకొనగల్గుతారు.

మీ కుటుంబ వాతావరణంసర్వసాధారణంగా మీకు మనశ్శాంతినీ ఉత్సాహాన్నీ అందజేయగలదిగానే ఉంటుంది మీ బంధుమిత్రులూ మీ కుటుంబమందలి వ్యక్తులూ, మీకు తమ సహకారాన్ని అందజేస్తారు.

వృషభం

(కృత్తిక 2,3,4 రోహిణి మృగశిర 1;2) మే 15 నుండి జూన్ 14 వరకు)

(శని జన్మరాశియందు సువర్ణమూర్తి అర్ధ శుక్రుడు. గురుడు సప్తమమున సువర్ణమూర్తి, పూర్ణ శుక్రుడు. రాహు కేతువులు 9-3 రాసుల యందు సువర్ణ మూర్తులు త్రిపాదాధిక శుక్రులు.

రవి ద్వితీయమున అశుభుడు కుజుడు నవమమున అశుభుడు. శుక్రుడు ద్వితీయమున శుభుడు. శుక్రుడు జన్మరాశియందు ద్వితీయమందు శుభుడు.

చంద్రుడు 27న తృతీయమున శుభుడు 28 నుండి 1 వరకూ చతుర్థ పంచమములలో అశుభుడు, తర్వాత షష్ఠమ సప్తమములలో శుభుడు.

మీ ఆర్థికస్థితి ఈ వారంలోమీకుతప్పక సంతృప్తి నీయగలదిగానే ఉంటుందని చెప్పవచ్చు. ఈ వారపు అర్ధంతాలలో మీచేతికి అధికమైన మొత్తాలలో డబ్బు అందుతూనే ఉంటుంది. వార మధ్యంలో ఖర్చులు అధికంగాఉన్నా మీరీ వారాంతానికి తగినంత ఎక్కువ మొత్తాన్నే నిలువచేసుకొనగలుతారు.

మీకుటుంబ వాతావరణం ఈ వారంలో మీకు మనశ్శాంతినీ, ఉత్సాహాన్నీ అందజేయగలదిగానే ఉంటుంది. ఈ వారాంతంలో మీ గృహానికి అతిథులు విచ్చేయటమూ, మీరు వారిని ఎంతగానో ఆదరించి వారి మన్ననకు పాత్రులు కాగల్గటమూ సూచించబడుతున్నాయి.

మీరీ వారపు ఇధ్యంతాలలో తలపెట్టుకున్న కార్యక్రమాలు విజయవంతం కాగల్గుతాయి. కాని మీరు మీ ఆశయసిద్ధికై నిర్విరామంగా కృషిచేయవలసి యుంటుంది. ఉన్నత స్థాయిగల మీ మిత్రుల సహకారంవల్ల మీరు మీకు సంబంధించిన అన్ని రంగాలలోనూ అభివృద్ధిని సాధిస్తూ ముందుకు పోగల్గుతారు.

మీ ఆర్థికస్థితి ఈ వారంలో మీకు సంతృప్తినీయగలదిగానే ఉంటుందని చెప్పవచ్చు ఈ వారమంతా మీచేతికి ఏదో రీతిగా డబ్బు అందుతూనే ఉంటుంది కాని ఖర్చులు చాలా ఎక్కువగా ఉండటంవల్ల మీరీ వారంలో ఏమాత్రమూ నిలువచేసుకొనే వీలుండదు.

మీ కుటుంబవాతావరణం ఈవారంలో మీకు మనశ్శాంతినీ. ఉత్సాహాన్నీ అందజేయగల్గుతుంది మీ బంధుమిత్రులూ, మీ కుటుంబమందలి వ్యక్తులు మీకు తమ సహకారాన్ని తప్పక అందజేస్తారు

సింహం

(మఘ, పుబ్బ, ఉత్తర 1, ఆగస్టు 15 నుండి సెప్టెంబరు 14 వరకు):-

శని దశమమున త్రామ్రమూర్తి పాదాధిక శుక్రుడు, గురుడు చతుర్థమున త్రామ్రమూర్తి పూర్ణ పాపి రాహుకేతువులు 6-12 రాసులయందు తామ్రమూర్తులు పాదశుక్రులు.

రవి లాభమున శుక్రుడు కుజుడు తృతీయమున శుక్రుడు. బుధుడు లాభమున శుక్రుడు. శుక్రుడు 30 వరకూ దశమమున అశుభుడు తర్వాత లాభమున శుక్రుడు

చంద్రుడు 27 న వ్యయమందు అశుభుడు 28,29 లలో జన్మరాశియందు శుక్రుడు. 30,1 తేదీలలో ద్వితీయమున అశుభుడు. తర్వాత తృతీయమున శుక్రుడు

మీ ఆర్థికస్థితి ఈవారంలో తప్పక మెరుగు అవుతుంది ఈ వారమంతా మీచేతికి ఏదోరీతిగా అధికమైన మొత్తాలలో డబ్బు అందుతూనే ఉంటుంది. ఖర్చులు అధికంగానే ఉన్నప్పటికీ మీరీ వారాంతానికి ఏకొంత మొత్తమయినా తప్పక నిలువచేసుకొనగల్గుతారు.

మీకుటుంబ వాతావరణం మీకివారంలో తప్పక మనశ్శాంతినీ, ఉత్సాహాన్నీ అందజేయగలుతుంది. ఈవారపు ప్రథమార్థంలో మీగృహంలో ఏవైనా శుభకార్యాలు జరుగవచ్చు.

మీరీవారంలో తలపెట్టుకున్న కార్యక్రమాలు చాలా భాగం విజయవంతం కాగలవు. ఉన్నత స్థాయిగల మీమిత్రుల సహకారంవల్ల మీరు మీకుసంబంధించిన అన్ని రంగాలలోనూ అభివృద్ధిని సాధిస్తూ ముందుకు పోగల్గుతారు.

కన్య

(ఉత్తర 2,3,4, హస్త, చిత్త, 1,2 సెప్టెంబర్ 15నుండి అక్టోబరు 14వరకు)

[శని నవమమున రజిత మూర్తి అర్ధాధిక శుక్రుడు గురుడు తృతీయమున రజితమూర్తి. పాద శుక్రుడు రాహుకేతువులు 6-7. రాసులయందు రజితమూర్తులు త్రిపాద శుక్రులు.

రవి దశమమున శుక్రుడు. కుజుడు పంచమమున అశుభుడు బుధుడు దశమమున అశుభుడు శుక్రుడు 30వరకూ నవమమున అశుభుడు తర్వాత దశమమున శుక్రుడు

చంద్రుడు 27 న వ్యయమందు అశుభుడు 28,29 లలో జన్మరాశియందు శుక్రుడు. 30,1 తేదీలలో ద్వితీయమున అశుభుడు. తర్వాత తృతీయమున శుక్రుడు

మీ ఆర్థికస్థితి ఈవారంలో మీకు సంతృప్తినీయగలదిగానే ఉంటుంది. ఈ వారమంతా మీ చేతికి ఏదోరీతిగా డబ్బు అందుతూనే ఉంటుంది. ఖర్చులు ఎక్కువగా ఉన్నా మీరు ఏకొంత మొత్తాన్నయినా నిలువచేసుకొనగల్గుతారని చెప్పవచ్చు.

తుల

(చిత్త 3,4, స్వాతి విశాఖ 1,2,3 అక్టోబరు 15 నుండి నవంబరు 14 వరకు)

శని అష్టమమున లోహమూర్తి. పూర్ణ పాపి గురుడు ద్వితీయమున లోహమూర్తి అర్ధశుక్రుడు రాహుకేతువులు 4-11 రాసులయందు సువర్ణమూర్తులు త్రిపాద శుక్రులు

రవి నవమమున అశుభుడు. కుజుడు చతుర్థమున అశుభుడు బుధుడు నవమమున అశుభుడు శుక్రుడు అష్టమ నవమములలో శుభుడు

చంద్రుడు 29వరకూ దశమ ఏకాదశములలో శుభుడు. 30 1 తేదీలలో వ్యయమున అశుభుడు 2,3 తేదీలలో జన్మరాశియందు శుభుడు)

ఈ వారంలో మీరు తలపెట్టుకున్న కార్యక్రమాలుకొన్నిఅయినా విజయవంతం కాగల్గుతాయి కాని మీరు మీ ఆశయసిద్ధికై నిర్విరామంగా కృషిచేయవలసియుంటుంది

మీ ఆర్థికస్థితి ఈ వారంలో మీకు సంతృప్తినీయగలదిగానే ఉంటుందని చెప్పవచ్చు ఈవారమంతా మీచేతికి ఏదో రీతిగా డబ్బు అందుతూనే ఉంటుంది కాని ఖర్చులు అధికంగా ఉండటంవల్ల మీరు ఆశించినంత ఎక్కువ మొత్తాన్ని నిలువ చేసుకొనే వీలుండదు

మీ కుటుంబవాతావరణం సర్వసాధారణంగా మీకు మనశ్శాంతినీ ఉత్సాహాన్నీ అందజేసేదిగానే ఉంటుంది. మీ బంధుమిత్రులూ, మీ కుటుంబమందలి వ్యక్తులూ మీకు తమ సహకారాన్ని తప్పక అందజేస్తారు.

వృశ్చికం

(విశాఖ 4, అనూరాధ జ్యేష్ఠ నవంబరు 15 నుండి డిసెంబరు 14 వరకు)

శని(నవమమున త్రామ్రమూర్తి. పాద శుక్రుడు గురుడు జన్మరాశి యందు త్రామ్రమూర్తి పూర్ణ పాపిరాహుకేతువులు 3-9 రాసుల మందు లోహమూర్తులు సామాన్యులు.

రవి అష్టమమున అశుభుడు కుజుడు ద్వితీయమున శుభుడు బుధుడు అష్టమున శుభుడు శుక్రుడు 30వరకూ నవమమున అశుభుడు తర్వాత అష్టమమున శుభుడు

చంద్రుడు 27నసప్తమములోఅశుభుడు తర్వాత 1వరకూ దశమ ఏకాదశములలో శుభుడు 2, 3 తేదీలలో వ్యయమందు అశుభుడు.)

మీ ఆర్థికస్థితి ఈ వారంలో మీకు సంతృప్తినీయగలదిగానే ఉంటుందనిచెప్పవచ్చు ఈవారమధ్యంలో మీ చేతికి అధికమైన మొత్తాలలో డబ్బు అందుతుంది ఖర్చులు అధికంగా ఉన్నా మీరీవారాంతానికి ఏకొంత మొత్తాన్నయినా నిలువచేసుకొనగల్గుతారు

మీ కుటుంబ వాతావరణం కూడా ఈ వారంలో మీకు మనశ్శాంతినీ,ఉత్సాహాన్నీ అందజేయ గలదిగానే ఉంటుంది వార మధ్యంలో మీ గృహానికి అతిథులు విచ్చేయటమూ, మీరు వారిని ఎంతగానో ఆదరించి వారి మన్ననకు పాత్రులు కాగల్గటమూ సూచించబడుతున్నాయి.

మీరీవార మధ్యంలో తలపెట్టిన కార్యక్రమాలు విజయవంతమే కాగల్గుతాయి ఉన్నత స్థాయిగల మిత్రుల సహకారం మీకు లభించనుంది.

ధనుస్సు

(మూల, పూర్వాషాఢ, ఉత్తరాషాఢ 1; డిసెంబర్ 15 నుండి జనవరి 13 వరకు)

[శని షష్ఠమమునసువర్ణమూర్తి పూర్ణ పాపి రాహు కేతువులు 2 8 స్థానములలో సువర్ణమూర్తులు పాదాధిక శుక్రులు.

రవి సప్తమమున అశుభుడు కుజుడు నవమమున అశుభుడు బుధుడు సప్తమమున. శుక్రుడు షష్ఠ నవమములలో అశుభులు.

చంద్రుడు 29 వరకూ అష్టమ, నవమములలో అశుభుడు. తర్వాత దశమ ఏకాదశములలో శుభుడు]

మీ కుటుంబవాతావరణం ఈ వారంలో మీకు సామాన్యమైన తృప్తిని మాత్రమే అందజేయగల్గుతుంది ఈ వారపు ప్రథమార్థంలో మీ పిల్లల ఆరోగ్యంలో లోపం కలగకుండా తగు ముందు జాగ్రత్తలు తీసుకొనడం అవసరం

మీరీవారపు ద్వితీయార్థంలో తలపెట్టుకున్న కార్యక్రమాల కొన్ని అయినా విజయవంతం కాగలుతాయి కాని మీరు మీ ఆశయసిద్ధికై నిర్విరామంగా కృషిచేయవలసి ఉంటుంది

మీ ఆర్థికస్థితి ఈ వారంలో మీకు సంతృప్తినీయ గల్గుతుందనే చెప్పవచ్చు ప్రథమార్థంలో మీరు ఎదురుచూచిన డబ్బు సకాలంలో లభించకపోయినప్పటికి మీ కేమీ ఇబ్బంది కలుగదు. ద్వితీయార్థంలో మీకు పంచి ధనలాభం సూచింపబడుతోంది.

మకరం

(ఉత్తరాషాఢ, 2,3,4, శ్రవణం, ధనిష్ఠ 1.2 జనవరి 14 నుండి ఫిబ్రవరి 14 వరకు)

(శనిపంచమమున రజితమూర్తి అర్ధ శుక్రుడు గురుడు లాభమున రజితమూర్తి పూర్ణశుక్రుడు రాహుకేతువులు 1-7 రాసులలో తామ్రమూర్తులు పాపులు

రవి షష్ఠమున శుక్రుడు కుజుడు జన్మరాశియందు అశుభుడుబుధుడుషష్ఠమున శుక్రుడు శుక్రుడు 30 వరకు పంచమున శుభుడు. తర్వాత షష్ఠమున అశుభుడు

చంద్రుడు 29 వరకూ నవమమున శుభుడు తర్వాత 1 వరకు అష్టమ నవమములలో అశుభుడు తర్వాత దశమమున శుభుడు]

మీరీవారంలో ఏముఖ్య కార్యక్రమాలు తలపెట్టుకున్నా వాటిని ఈ వారపు ప్రథమార్థంలోనే నిర్వహించ ప్రయత్నంచటం మంచిది. ద్వితీయార్థం మీ కంతగా అనుకూలించక పోవచ్చు. ఏది ఏలా ఉన్నా ఉన్నతస్థాయిగల మీ మిత్రుల సహాయ సహకారాలు మీకు లభిస్తూనే ఉంటాయి

మీ ఆర్థికస్థితిని గూర్చి మీరీవారంలో ఏ మాత్రమూ చింతించవలసిన పనిలేదు. ఈ వారపు ప్రథమార్థంలో మీచేతికి అధికమైన మొత్తాలలో డబ్బు అందుతుంది ద్వితీయార్థము ఖర్చులు ఎక్కువగాఉన్నా మీరీ వారంతానికి తగినంత ఎక్కువ మొత్తాన్నే నిలువచేసుకొనగల్గుతారు

మీకుటుంబ వాతావరణం సర్వసాధారణంగా మీకు మనశ్శాంతినీ, ఉత్సాహాన్నీ అందజేయగలదిగానే ఉంటుంది ఈ వారమధ్యంలో మీచేతికి అధికమైన మొత్తాలలో డబ్బు అందుతుంది. మీరీ వారాంతానికి తగినంత ఎక్కువమొత్తాన్నే నిలువ చేసుకొనగల వీలున్నది

మీ ప్రశ్నకు జవాబు

1) అంకం లక్ష్మీరాజం, సాలూరం:- మిమ్మల్ని రెచ్చగొట్టే అమ్మాయిల సంఖ్య హెచ్చితే ప్రమాదం. జాగత ఇంతకూ మిమ్మల్నిచూచి వాళ్ళెందుకు నవ్వుతున్నారో! వెంటనే వెళ్ళి అద్దములో చూచుకోండి తెలిసి పోతుంది

ప్రమోషన్

(3వ పేజీ తరువాయి)

పుండు కాకి కేవిముద్దు? పనితాలేదని విసుక్కుంటున్నాడు. కోపగించుకుంటున్నాడు మొదటిరోజే యిలావుంది ముందు ముందేలా వుంటుందో! కోపాన్నీ, విసుగునూ, ప్రదర్శించడానికి తాపత్రయపడే కేంద్రమయిపోయాడు. ఆఫీసునిండా జనముంటే అది పికెండీకరణమయ్యేది

అన్నానికి యింటికెళ్ళాలని లేదట! "ఇంటికిపోతే నిన్నవదు. రానిసాడాయి హోటల్ నుండి కారియర్ తెప్పిస్తాను యిక్కడ్నే తిందువుగాని." అన్నాడు ఆఫీసరు గారు తాను మాత్రం ఇంటికెళ్ళి భోజనం చేసివచ్చాడు రాత్రయినా యింటికి పోనివ్వలేదు. పోలీసులతో యిదేమంది సక్కదిట్టల తిప్పిలాడు ఆఫీసులో ఎవెళ్ళినా పోలీసులు ప్రత్యక్షం

ఆఫీసొక జైలులావు-ది-ఆఫీసర్ జైలు సూపర్నింటుగా వున్నాడు. పోలీసుల వార్డర్‌గా కనిపిస్తున్నారు.

భరించరాని ఈ బలవంతపు బాకీరీ నుండి బయట పడాలి అదాయం, ఆశలు కోరికల గుఱలను పరుగెతించడానికి జనం ఆఫీసుకు వస్తేగదా!

కులం చెడా సుఖం దక్కలేదు

చెళ్ళాంబిడలను కూడా చూడ నోచుకోలేని బతుకైపోయింది ఆఫీసే సర్వ ప్రపంచం హోటల్ పెట్టుకులే ప్రాణాధారం

పంజరంలో చిక్కిన చిలుక విలవిల లాడుతోంది. ఏప్రిల్ నెల పూర్తయింది

హోటల్ బిల్స్ మినహాయించుకోగా వచ్చిన జీతంరాళ్ళు చేతిలో పడ్డాయి

"నమ్మెలో చేరితే యీ సదుపాయం వుండేదా మినర్ "అన్నట్లుగా ఆఫీసరు చూసాడు

ఈ చేరు సంసారం హోటలు బిల్సుతో జరిగిన అన్యాయం, అదనపుభారం, ఆఫీసరుగారి దివ్యచిత్తానికి వచ్చినట్లు లేదు. అరుగురు చేయాల్సినపని అర్ధగాడిదలా తనొక్కడే చేశాడు హోటల్ బిల్సే తనకు వచ్చిన ప్రతిఫలం గుండెపగిలిన భార్యాపిల్లలు తన మనోనే తంముందు కనబడుతున్నారు తలచుకుంటే నే గెండె బేజారవుతుంది ఆఫీసరు అనుగ్రహం తనను ఎన్నాళ్లు కాపాడుతుంది నీళ్ళలో నుండి బయటపడేసిన చేపలావుంది తన పరిస్థితి. యిదోకృత్రిమ వంచనం, పోలీసు యినుపతెరల ప్రపంచం జలుకన్నా చండాలమైన జైలులాంటి ఆఫీసు చీలుకలు పెట్టే యీ బూటక నాటకంలో తానొక ప్రధాన పాత్రధారి తలచుకుంటేనే అసహ్యం వేస్తుంది అందరికళ్ళు తన మీదే పస్నట్టున్నాయి వెలివేసినట్లుగా చూస్తారు. దీనికన్నా నమ్మెలో చేరితేనే హాయిగా వుండేది. ఏమిసుఖంబాపుకుంటున్నాను. మానసికబాధైనా తప్పేది తన స్థానం తనవాళ్ళలోనేవుంది. ఈ ఆఫీసరూ పోలీసుల మధ్య తనకు స్థానం లేనే లేదు. మందలోవుంటేనే గొర్రెకు రక్షణ

తాయి. ఉన్నత స్థాయిగల మీ మిత్రుల సహాయ సహకారాలు మీకుపూర్తిగా లభించటంవల మీరు మీకుసంబంధించిన అన్ని రంగాలలోనూ అభివృద్ధిని సాధిస్తూ ముందుకు పోగల్గుతారు

మీ ఆర్థికస్థితి ఈ వారంలో మీకు తప్పక సంతృప్తి నీయగల్గుతుంది ఈ వారమధ్యంలో మీచేతికి అధికమైన మొత్తాలలో డబ్బు అందుతుంది. మీరీ వారాంతానికి తగినంత ఎక్కువమొత్తాన్నే నిలువ చేసుకొనగల వీలున్నది

తోడేళ్ళగుంపులో రక్షణ వుంటుందనుకున్నట్టుగా వుంది తన వ్యవహారం

తాను తోందర పడ్డాడేమో! పొరపడ్డాడేమో! ఇలాభావపరంపర సాగుతుంది

ఆఫీసరు ఏదో పిలుస్తున్నాడు కాని తనకు వినవడడం లేదు. విసే వరిస్థితిలో గూడా లేదు

సినాదాలు వినపడుస్నాయి. యూనియన్ పూరేగింపు కాబోలు వస్తున్నది వున్నట్టుండి ఊరేగింపు ఆఫీసులోపలికి తోసుకువచ్చింది ఆ ఊరేగింపు సంఘ విద్రోహము పేర దాడిచేసే సైన్యంలా వుంది. పోలీసుల విజిల్సు—లారీల—లాఠీల లాన్సుల పూరేగింపును తరిమికొట్టే బలుల్సు—సినిమా రీళ్ళలాకళ్ళ ముందు చకాచకా సాగిపోతున్నాయి.

చిక్కని పక్షికొనం. పొందికూచున్న పేరాగాలు ఆఫీసరు తనపేరని పెడుతున్నాడు

"పేరు పెట్టాం లేదు మిస్టర్ రామనాథం పోలీసులున్నారు తువాకి స్కాల్డ్‌కుపోన్ జెసాను అంటున్నాడు ఆఫీసరు. జరగబోయే అనవాళ్ళ రకపాతాన్ని చూచి ధైర్యం జెబుతున్నాడు

రామనాథం తన సీటో, నుండి హఠాత్తుగా లేచాడు వెయ్యిమళ్ళ వేగంతో పెరుపులా పరుగెత్తాడు పూరేగింపులో కలిసిపోయి తలపోయిన బిడ్డ, తలిలో కలిసినట్టుగా మారిపోయింది వాతావరణం. "యూనియన్ జిందాబాద్" అన్న నినాదాలు దక్కులు పిక్కటిల్లాయి ఎడబాసిన బిడ్డను ఎత్తి ముద్దుపెట్టుకొని హత్తుకున్న అనభూతిని పొందింది ఊరేగింపు. అదే అనభూతితో, ప్రవాహంలాగా ముందుకు సాగింది.

JUPITER

ROLLING SHUTTERS

హైదరాబాద్-21 ఫోన్: 72316

పశువుల అమ్మకం

ఒక బ్రీడింగ్ ఎద్దు (జెర్సీ)

హర్యానా మరియు జెర్సీక్రాస్ ఆవులు అమ్మకానికి గలవు

సంప్రదించండి: ఫోన్ 89581/

ఎక్స్‌టెన్షన్: 41.

(ఆర్. 4924)

35సం॥ అనుభవం

వరి బీజము బుడ్డలు బీజకుబు

మొదలగు వాడులకు ఆపరేషన్

లేకుండా గ్యారంటీగా బాగుచేయబడును

వివరములకు:

రాజు అండ్ కో అనుపత్రి

గౌరిగూడ నయు బస్ డిపో ఎదుట, రామ్ మందిర్ రోడ్, హైదరాబాద్-12 ఆ.ప్ర

ఆఫీస్ ఫోన్: 42870 ఇంటి ఫోన్: 38544.

(Khan & Sons)

Shri, Ghulam Hassain B.A., B.Ed., Proprietor, People's Tutorial College, is leaving Hyderabad by Air on 28th, June, 71 on a 'World Study Tour'. His tour programme includes important places in the Middle East, Europe, Canada, United States and the Far-East.

లంసా

చాకొలెట్ టీ

లాసా

స్పెషల్ టీ

ఒకసారి పయత్నించి రుచి చూడండి మళ్ళీ వదలి పెట్టరు

నీలగిరి టీ ఎంపోరియం

మొజంజాహీమార్కెట్, హైదరాబాద్

గృహ నిర్మాణములకు, పరిశ్రమలకు

నాణ్యమైన ఇనుము సరసమైన ధరలకు లభించును

మీకు అవసరమైన రకాలకు మాతో సంప్రదించుడు

సికిం దాబాదు బరన్ అండ్ స్టీలు సెంటర్

6-6-266 కవాడీగూడరోడ్డు, బస్సీలాల్‌పేట సమీపము

సికింద్రాబాద్ ఫోన్: 75351, 77231

(Khan & S

150 సంవత్సరాలు!



మీ దాంపత్య జీవితం ఆనందదాయకంగా వున్నదా, లేకపోతే చాలా అనుభవం గల డా॥ మలిక్ స్పెషలిస్టును సంప్రదించండి బలహీనతకు నరాల బలహీనతకు నిక్కచ్చియైన చికిత్స చేయబడును. 150 సంవత్సరాలనుంచి వైద్యమనేది వారి ఇంట వంశపారంపర్యముగా వచ్చుచున్నదని మరువకుడు ఆయనను మీరు సంప్రతించి కొత్త జీవితమును కొత్త శక్తిని బలాన్నిపొంది మీ దాంపత్య జీవితాన్ని ఎందుకు సుఖమయం చేసుకోకూడదు? చికిత్స గోప్యముగా ఉంచబడును మందులు యంత్రాలతో చికిత్స చేయబడును ఇంటనే గుణమిచ్చును సంప్రతించు వేళలు ఉదయం 9-00 నుంచి 1_00 వరకు 5-00 నుంచి 8-00 వరకు ఫోన్ నంబర్ 35401

మోడరన్ డిస్పెన్సరీ

వెంకటేశ్ టాకీస్‌వద్ద వద్దుర్గా

నారాయణగూడ బౌరస్తా, హైదరాబాద్

(BAP)

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము

టెండరు ప్రకటన

నెం॥ టి. యస్. ఐ. 3/1971-72. పబ్లిక్ వర్క్స్ కార్యాలయము

తెలంగాణా ఇరిగేషన్ ప్రాజెక్టు సర్కిల్. రెడ్‌హిల్స్ హైదరాబాద్-4 ఆం.ప్ర.

కిలులేసిన టెండర్లు. రిజిష్టరు చేయబడిన కంట్రాక్టర్లనుండి మరియు ప్రసిద్ధిగాంచిన సంస్థల(Firms of Repute) నుండి సూపరింటెండింగ్ ఇంజనీరు, సర్కిల్‌చే సాయంత్రము 3-00 గంటలలోపు ఈ క్రింద ఇవ్వబడిన లేదీన పేరేటందుకు ఆహ్వానింపబడినది.

టెండరు అదేదినము సాయంత్రము 3-30 గంటలకు తెరువబడును కంట్రాక్టర్లచే నియమింపబడిన ఏజెంటు రావచ్చును.

వర్క్స్ నెం.	పని పేరు	కంట్రాక్టు పద్ధతి	పనిపూర్తిచేయ కాలము	టెండరు పత్రముల విలువ	టెండరు స్వీకరించే తేదీ	టెండరు పత్రములు అమ్మకపు తేదీలు	టెండరు పత్రములు విలువలో ధరఖాస్తు స్వీకరించే తేదీ	Remarks
1	వేపూరు ఆనకట్ట యొక్క- ఎడమప్రక్క కాలువ త్రవ్వడము మరియు సి. డి. వర్క్స్ కట్టడము సూర్యాపేట తా॥ నల్లగొండజిల్లా॥	కె-2	6 నెలలు	2500/-	25-75	21-7-71	15-7-71 నుండి 17-7-71	12-7-71
2	కుడిప్రక్క కాలువ త్రవ్వడము మరియు కాలువపైన సి డి వర్క్స్ కట్టడము సూర్యాపేట తా॥ నల్లగొండ జిల్లా.	కె-2	డిటో	2900/-	25-75	"	15-7-71 నుండి 17-7-71	12-7-71

1. టెండరు పైన ఇవ్వబడిన కాలములో ఆఫీసు పనిచేయు దినములలో సూపరింటెండింగ్ ఇంజనీరు, టి ఐ పి, సర్కిల్, హైదరాబాద్‌నుండి తీసుకొనవచ్చును.
2. టెండరు యివ్వని పరిస్థితిలోకూడ టెండరు విలువలు తిరిగి ఇవ్వబడవు.
3. టెండరు పత్రముల విలువ State Bank of Hyderabad ExecutiveEngineer ఐ బి. నల్లగొండ పేరున "U—Remittances III—O.R. —Items adjustable by P.W.D. cost of Tender Schedule కట్టవలయును

సూపరింటెండింగ్ ఇంజనీరు. పి. డబ్ల్యు. డి

ఇరిగేషన్ సర్కిల్ హైదరాబాద్-ఆం.ప్ర.



27-6-1971 నుండి 3-7-1971 వరకు

రచన:- ప్రొఫెసర్ మూర్తి, ఎం. ఏ. మేనేజింగ్ డైరెక్టర్ ది ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ అస్ట్రాలజీ [రిజిస్టర్డు] చిక్కడపల్లి మెయిన్‌రోడ్డు హైదరాబాద్-20

కార్యక్రమాలు కొన్నిమాత్రమే విజయవంతం కాగల సావకాశం ఉంది. కాని మీరు మీ ఆశయస్థితికై నిర్విరామంగా కృషి చేయకతప్పదు.

మీ ఆర్థికస్థితికూడా ఈవారంలో మీ కంతగా సంతృప్తినీయలేక పోవచ్చు. ఈ వారపు ప్రథమార్థంలో మీచేతికి కొంత డబ్బు అందుతుందికాని అది ఎక్కువ మొత్తాలలో ఉండదు పైపెచ్చు. ఖర్చులు చాలా ఎక్కువగా ఉంటాయి. ఈ విషయాలుకూడా మీలో కొంత ఆందోళన కిల్గించవచ్చు.

కర్కాటకం

(పునర్వసు 4 పుష్యమి, ఆశ్లేష; జూలై 15 నుండి ఆగస్టు 14 వరకు)

[శని లాభస్థానమున సువర్ణమూర్తి పూర్ణ శుక్రుడు గురుడు పంచమమున సువర్ణమూర్తి. పూర్ణ శుక్రుడు రాహు కేతువులు 7 1 రాసులలో లోహమూర్తులు పూర్ణ పాపులు.

రవి వ్యయమందు అశుభుడు. కుజుడు నవమమున అశుభుడు. బుధుడు వ్యయమందు అశుభుడు. శుక్రుడు లాభమున వ్యయమున శుభుడు.

చంద్రుడు 27 న జన్మరాశియందు శుభుడు. 28, 29 తేదీలలో ద్వితీయమున అశుభుడు 30, 1 తేదీలలో తృతీయమున శుభుడు. తర్వాత చతుర్థమున అశుభుడు]

మీరీవారంలో తలపెట్టుకున్న కార్యక్రమాలు కొన్ని అయినా తప్పక విజయవంతం కాగల్గుతాయి. కాని మీరు మీ ఆశయసిద్ధికై నిర్విరామంగా కృషిచేయవలసి యుంటుంది ఉన్నత స్థాయిగల మీ మిత్రుల సహకారంవల్ల మీరు మీకు సంబంధించిన అన్ని రంగాలలోనూ అభివృద్ధిని సాధిస్తూ ముందుకు పోగల్గుతారు.

మీ ఆర్థికస్థితి ఈ వారంలో మీకు సంతృప్తినీయగలదిగానే ఉంటుందని చెప్పవచ్చు ఈవారమంతా మీచేతికి ఏదో రీతిగా డబ్బు అందుతూనే ఉంటుంది కాని ఖర్చులు చాలా ఎక్కువగా ఉండటంవల్ల మీరీవారంలో ఏమాత్రమూ నిలువచేసుకొనే వీలుండదు.

మీ కుటుంబవాతావరణం ఈవారంలో మీకు మనశ్శాంతినీ. ఉత్సాహాన్నీ అందజేయగల్గుతుంది మీ బంధుమిత్రులూ, మీ కుటుంబమందలి వ్యక్తులు మీకు తమ సహకారాన్ని తప్పక అందజేస్తారు

సింహం

(మఘ, పుబ్బ, ఉత్తర 1, ఆగస్టు 15 నుండి సెప్టెంబరు 14 వరకు):-

శని దశమమున త్రామ్రమూర్తి పాదాధిక శుక్రుడు, గురుడు చతుర్థమున త్రామ్రమూర్తి పూర్ణ పాపి రాహుకేతువులు 6-12 రాసులయందు తామ్రమూర్తులు పాదశుక్రులు.

రవి లాభమున శుక్రుడు కుజుడు తృతీయమున శుక్రుడు. బుధుడు లాభమున శుక్రుడు. శుక్రుడు 30 వరకూ దశమమున అశుభుడు తర్వాత లాభమున శుక్రుడు

చంద్రుడ